744) ఝుంఝూటి

ప॥ రారా చిన్నన్న రారోరి చిన్నవాడ। రారా ముద్దులాడ రారోరి బాలకృష్ణ॥

చ॥ కిందిచూపుల గిలిగిలించి ఆల-। మంద గొల్లెతల మరిగించి।
సందడి వలపించి జవరాండ్ల ఊర। విందవైనయట్టి వేడుక కాడా॥

చ॥ కొదలు మాటలనె గొణకుచు భూమి-। సుదతుల సిగ్గులు చూరాడి।
చిదుకు చేతలనె చెనకుచు ముద్దు-। పెదవిచవులు చూపిన జాణకాడా॥

చ॥ కలికి తనముననె కరగించి కాచె। చెలుల కగిటనె చెలగి।
లలనామణియైన లక్కిమమ్మ। గలసుక శ్రీవేంకట నాథుడైన వాడ॥